
Regd No. N. 45 / M 3813

వెల ఒక అణా

సిరియాలో జర్మనువిమానాల ప్రవేశము.

102563



నిజాం రాష్ట్ర అష్టమాంధ్ర మహా సభ తీర్మానములు.

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౬ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౩ వృషసం॥ర జ్యేష్ఠ శు॥౧౯ (౪-౯-౧౩౫౦ ఫ.) సోమవారము సంచిక ౧౧

సిరియాలో జర్మను విమానములు

డీగాల్ పక్షమువారి ప్రతిఘటన యత్నము?

సిరియావ్యవహారము

సిరియాలోకి జర్మనులు అంతకంతకు ఎక్కువగా చేరునట్లు తెలియుచున్నది. కాని అక్కడ యుద్ధము సాగించుటకు చాలినంతమంది చేరినట్లు సరిగా తెలియుటలేదు రోజుకు ౧౨ విమానాలవంతున జర్మనువిమానాలు సిరియాలోకి చేరుచున్నవట రోజురోజునకు సిరియాలో ఉండే ఫ్రెంచిసేనలపైనను, ఫ్రెంచిప్రభుత్వముపైనను జర్మనులఅధికారము దృఢపడుచున్నదట.

ఫ్రెంచిప్రభుత్వమువారును జర్మనులకుతోడ్పడుచున్నట్లు కనబడుచున్నది. తూర్పుసిరియాను ట్టడివేయబడినస్థితిలో నున్నదనిసిరియాహైకమిషనరుఅగుజనరల్ డెన్జు గారు ప్రకటించి,ముట్టడికాలమునకుతగినఏర్పాటులనచట చేయుటకు సాకును సం పా దిం చి నా రు. సిరియాసమాచారము ఈజిప్టుమీదుగా బ్రిటిషువారికి తెలియకుండ సిరియాకును ఈజిప్టుముఖ్యపట్టణముగు కైరోకును సంబంధమును కలుపు తంతితీగెలు ఉపయోగించకుండ ఫ్రెంచిప్రభుత్వముచే చేయబడినవి. సిరియా బానుకొనియందు పాలెస్టయినుపైపు సరిహద్దులో రోడ్డులయందు ప్రేలుడుమందులు నాటబడినవి. అక్కడివంతెనలు ఛేదించబడినవి, టాంకులను ప్రతిఘటించు యంత్రములను స్థాపించబడినవి.

కాని ఫ్రాన్సులో అనేకులు ప్రజలును, సైనికులును బ్రిటిషుపక్షపాతము కలిగియున్నారు గనుక జర్మనులు సిరియాలో పూర్తిగా కాలునిలువ ద్రొక్కకొనకముందే డీగాలుపక్షమువారిని పంపించి బ్రిటిషుపక్షపాతులును. జర్మను ద్వేషులును నగు ఫ్రెంచివారలనుతమపైపుకు ఆకర్షించుకొనుటకై యత్నించుచున్నట్లున్నది. ఇప్పుడు డీగాల్ గారు పాలెస్టయినులోతమసేనతో చేరినట్లుఒక వార్తవచ్చినది. డీగాల్ గారిసేనలు బేరూట్ మీదను డమాస్కస్ మీదను దాడి వెడలకలెనని రూటరు సైనికవిలేఖరి సూచించుచున్నాడు బ్రిటిషువారును తమసేనలను పాలెస్టయినులో చేర్చుచున్నారు బ్రిటిషువిమానములు సిరియాలోనివిమానాశ్రయములపై బాంబులను వేయుచున్నవి. ఇట్టిదాడులు జూను ౧౪ తేదిన జరిగినవి. తర్వాత ౧౫ తేదిన సిరియాలోనిరేవుఅగు బేరూటు బాంబులువేయబడినవి.

భిక్షానిషేధశాసనము

బిచ్చమెత్తేవారికిశిక్ష

హైద్రాబాదునాణెములలో వెండితగ్గించుతారు.

హైద్రాబాదు(దక్కన్) అమర్దాదు ౩ ౨ అమర్దాదు ౧౩౫౦ ఫ: నాడు హైద్రాబాదు శాసనసభ సమావేశమయ్యెను. అందులో అనేకనూతనశాసనాలు అంగీకరింపబడెను. గౌ॥ సయ్యదబ్దులజీజుమంత్రిగారి అధ్యక్షతలో సమావేశమయ్యెను. మొట్టమొదట మాదిర్ దక్కన్ గారిమృతికి సభవారు తమవ్యసనమును ప్రకటించుచు ఒకనిముసము మౌన ధ్యానముతో నిలబడి ఆ మహామహునికి తీర్మానమును కావించిరి. తర్వాత హైద్రాబాదునిక్కాలలో ౧,౪,౨ అణాలలో వెండినిశేషముగాఉన్నదనియు బ్రిటిషిండియాలో ఇప్పుడు రూపాయిలోను ౧,౪ అణాలలోను వెండినిచాలాతగ్గించినారు కాబట్టి మనమున్నూ అట్లేచేయకుంటే నష్టపడుతామని శాసనసభా కార్యదర్శిగారు శాసనమును ప్రవేశపెట్టిరి. అదేప్రకారము ఇకముందుహాలీ సిక్కాలో ౧ రూ అణాబిళ్లలలోను, ౪ అణాబిళ్లలలోను ౨ అణాబిళ్లలలోను వెండినిచాలతగ్గించి బ్రిటిషిండియాలోని నాణెములవలె సిద్ధముచేయుదురు.

తర్వాత భిక్షానిరోధశాసనము ప్రవేశపెట్టబడెను. రాష్ట్రములో బి[illegible] ఎక్కువైనారనియు వారినినిరోధిం[illegible] ఇకముందువీధులలోకాని, ఇంటింట[illegible] బిచ్చమెత్తుకొనువారికి శిక్షయిచ్చినట్ల[illegible] ఒకచోట చేర్చి వారికిపనులు నేర్పించ[illegible] ఒకశాసనము ప్రవేశపెట్టబడెను ఫకీర్లకును, [illegible]గురువులకును ఈశాసనమువర్తించను. రా[illegible]చంద్రరావు అంతూ గారు దీనిపై ఒకసవరణ తె[illegible] లేకవిద్యార్థులు తిరిపమెత్తిచదువుకుందురనియు, ప్రజాసంస్థలకు చందాలెత్తువారిని బిచ్చగాండ్రక్రింద కట్టి పోలీసువారుకష్టపెట్టగలరనియు, పాఠశాలలకుపోవువారికిచ్చు చందాకూడా తప్పేనాగలదనియు, ఒకసవరణతెచ్చిరి. రాజాబహద్దరువెంకటరామారెడ్డి గారును పలువురు ఇతరులును సవరణను బలపరిచిరి అందుపైమంత్రిఅబ్దులజీజుగారు ఇట్లన్నారు "బిచ్చేనారను, అలీగరునుండి వచ్చే వారిని ఈశాసనముక్రింద పట్టివేస్తారనియు మీ భయం రాక॥ అవును అదికూడా సంభవము అప్పుడీహాసన్ కార్యదర్శిగారు సవరణను ప్రతిఘటించుచు చందాలు వేయుటకుపంపేదె బీదవిద్యార్థులకన్న దాపాదులు తిరిపముకావనియు. పాఠశాలకు పోవువారికి తానైతెలియపంపవ్వనియు చెప్పిరి తుదకు బిచ్చమెత్తువారుఅనుటకుమారుగా "భిక్షావృత్తి" అనుమాటపెట్టితెచ్చిక్కవదలుతుందని ఆచిన్నసవరణచేసి శాసనమును కావించిరి.

శ్రీ సావర్కరు జయంతి

హైదరాబాదు (దక్కన్), తీరు౩౧ హిందూమహాసభాధ్యక్షులగు సావర్కరుగారి జన్మదినోత్సవమును హైద్రాబాదునగరములో ని గౌలిగూడాలోని సుందర భవనములో ౨౭ మేనాడు గావింపబడెను గుల్బర్గాలోను, మరే గాంలోను ఆదేదినంగా ఆదేదినంనాడు జయంత్యుత్సవాలు జరిగెను.

యుద్ధ చందా

హైదరాబాదు (దక్కన్), తీరు౩౧ ౧౦౦౦౦పౌనుల దానమును హైద్రాబాదు యుద్ధ సహాయనిధి నుండి యుగోస్లావియాలో బాధితులకొరకు పంపనైనది.

ధర్మాదాయ శాసనము

హైదరాబాదు (దక్కన్) తీరు౩౧ హైద్రాబాదు హిందూప్రజామండలివారు మతసంబంధమగు ధర్మాదాయశాసనముచేసి మతసంబంధపుఆస్తుల పరిపాలనము మతశాఖాధీనము చేయనున్నారు. ఇప్పట్లో మతశాఖా పరిపాలన హిందూసంఘానికి నష్టకారిగాఉన్నది. ఈ శాఖ స్థాపించిననాటినుండి కేవలము ముసల్మానుల అభివృద్ధికేపనిచేసినది హిందూమతానికేమియుచేయలేదు. హిందూదేవాలయాల ఆదాయాలను మతశాఖవారికిచ్చినచో అదనము హిందువులుకానివారికై వినియోగింపబడును. తుల్జాపూరులోని దేవాలయముఆస్తిని అట్లేచేసినారు. పైగా హిందువుల మతాచారాలలో ఎల్లప్పటికిని ప్రభుత్వమువారు జోక్యంకలిగించుకొంటూ ఉండగలరు. అట్లయిన మతస్వాతంత్ర్యము మాయమగును. కావున ఈ శాసనాన్ని రద్దుచేయవలెను. హిందువులలో సనాతనులుకాని ఆర్యులుకాని, సిక్కులుకాని, జైనులుకాని ప్రభుత్వానికి ఈ శాసనమును తీసివేయుటకై కోరవలెను.

శ్రీహంపీవిరూపాక్ష స్వామివారు

శ్రీ శ్రీ జగద్గురుశంకరాచార్యహంపీవిరూపాక్షస్వాములవారు యీవైశాఖశుద్ధ౧౧లు సాయంత్రంగజోత్సవముతో శిష్యప్రార్థనచే ఆదిలాబాదుజిల్లాగ్రామం ప్రవేశించిరి అప్పుడు ప్రతిదినము పైడిమర్రిచంద్రశేఖర శాస్త్రుల్లవారిచే వుపన్యాసములుచెప్పియుండిరి.

ఇప్పుడుకల్లా అగ్నిహోత్ర శాస్త్రుల్లవారిచే ధర్మవుపన్యాసములు చేయించుచున్నారు. కొద్దిరోజులలో సైబంసప్రాంతం వెళ్లుచున్నారు.

నిజాంవీరశైవ పరిషత్తు

హైదరాబాదు (దక్కన్) జూన్౩ నిజాంవీరశైవపరిషత్తు విషయమైప్రచారమొనర్చుటకు మఠమువీరయ్యగారు, మరియురమాండ్లసాంబయ్యగారు, సంగారెడ్డిపేట, తాళ్లపల్లె, కల్వకూర్తి, చౌట్టపల్లె, జోగిపేటమొదలగు గ్రామాదులయందు పరిషత్తుఅధివేశనము కూడకమునుపే తమతమగ్రామములయందు వీరశైవసమాజము లస్థాపించుచుతాలూక మరియుజిల్లాపరిషత్తుల నేర్పాటుచేయుటకై ప్రోత్సాహపర్చుచు పరిషత్తు టికెట్లును విక్రయించుచుఅధివేశ సహాయార్థము చందాలనువసూలుచేయుటకు పర్యటనమొనర్చిరి. వీరిపర్యటనమందు సుమారు ౪౦ రూపాయిలధనము సేకరింపగలిగిరి.

ఉమ్రీలోఅల్లరి

నాందేడుజిల్లాలోని ఉమ్రీతనుస్థలములో గతవారము ౩౦-౪౦ మందిగుండాలుచేరి సేట్ బంకటలాల్, గోవిందరావుబర్తే, ధనరాజతిఅను వారలపైబడికొట్టిరి అందుమొదటియిద్దరు వైద్యాలయములో చికిత్సకైచేర్చబడినారు. గోవిందరావుస్థితి ప్రాణాపాయకరముగాఉన్నది. ఈ అల్లరివార్త తెలియగానే నాందేడునుండి కొంత పోలీసుసిబ్బందియును సర్కిలున్న ఉమ్రీకివెళ్లిరి.

పశువుల దొంగిలించుట

(ఒకవిలేఖరి)

ఈవారంబీదరులో, పశువులచావడిలో కట్టివేయబడిన ౪పశువులను ఎవరోదొంగతనముగ విప్పుకొనిపోయినారు. అవికొదిలాబాదుఅంగడిలో దొరికినవి. మరిరెండుపశువులు నిడిజెప్పులతాలూకాఅందోలులో దొంగిలింపబడి బీదరులోదొరికినవి. వీనినిగురించినవిచారణ బీదరులోజరుగుచున్నది. కనుకయీసమయమున ప్రభుత్వమువారుతగినచర్యతీసుకొని ఇతరులుయిట్టిచర్యలనుండి దూరు అగునట్లు చేయప్రార్థన.

చిలుకూరు ఆంధ్రమహాసభ

౨ ఎద్దుల బండిపై అధ్యక్షుల ఊరేగింపు

చిలుకూరులో అష్టమాంధ్రమహాసభ శ్రీ రావి నారాయణరెడ్డిగారి అధ్యక్షతలో విజయవంతంగాజరిగింది. హైద్రాబాదునుండి మంగళవారము నాడు మూడుబస్సులువెళ్లినవి. బస్సులు సరిగాలేనందున రెండుబస్సులు చిలుకూరుకు రాత్రి ౯గంటలకుచేరెను. అధ్యక్షులుండిన బస్సునుమాత్రము ముందుగాపంపిరి. అయినావాటిబస్సుగూడా నిర్ణీతకాలముకంటే రెండుగంటలు ఆలస్యంగావచ్చెను, అధ్యక్షులువచ్చినవెంటనే ౨ ఎద్దులబండిపైవారినిఊరేగింపుచేసిరి. ఈపనులలో విశేషముగా చేతవోలుకైతులు శ్రద్ధతీసుకొన్నారు. సభామంటపముపేరు రైతుపల్లె అని నిర్ణయించియుండిరి.

సభామండపము సుమారు౧౦౦౦౦మంది పట్టునట్లుదిగాఉండెను. కాని మహాసభకువచ్చినవారు ఇంచుమించు ౨౦౦౦మందికిపైగా ఉండవచ్చును ఆహ్వానసంఘాధ్యక్షులఉపన్యాసానంతరం అధ్యక్షులవారు తమఉపన్యాసంచదివిరి. ఈయుపన్యాసం ౩౬అచ్చుకాగితాలలో ముద్రింపబడింది. ఇంతవరకుకావింపబడిన అన్ని అధ్యక్షోపన్యాసాలపైకి ఈ యుపన్యాసమే పరిమాణాన్నిబట్టి చాలా గొప్పదియైయున్నది. రాత్రి చాలాఅయినందున సుమారు౧౨గంటలకు విషయనిర్ణయసభ ప్రారంభమయ్యెను విషయనిర్ణయసభలో హైద్రాబాదులో గతసంవత్సరం చనిపోయిన ఆంధ్రప్రముఖుల సంస్మరణవిషయంలో ఒకతీర్మానం తేబడెను. చనిపోయినవారిపట్టికలో గిడుగు రామమూర్తిగారు: న్యాపతిసుబ్బారావుగారు, జయంతికామయ్య గారిపేర్లను చేర్పవలెనని కోదాటినారాయణరావుగారు సవరణను తెచ్చిరి. సప్తమాంధ్ర మహాసభాధ్యక్షులగు మం. రామచంద్రరావుగారు దానిని ప్రతిఘటించిరి. సప్తమాంధ్రమహాసభా కార్యదర్శులైన ఇల్లుర్తి మాణిక్యరావుగారు సవరణ కనుకూలంగామాట్లాడిరి. తుదకు కోదాటినారాయణరావుగారి సవరణను బహుజనాభిప్రాయముచే త్రోసివేసిరి

మర్నాడు సభా ప్రారంభమయ్యెను. వీరాజాల్ మాస్టర్ త్రిమ్మజీ గారు మాట్లాడుచు రావినారాయణరెడ్డిగారు నిర్భీకులనియు గొప్పదేశసేవాపరాయణులనియు ప్రశంసించిరి- తర్వాత వినాయకరావు గారును ఆదేధోరణిలోమాట్లాడిరి-మహాసభకు రాజాబహద్దరు వెంకట రామారెడ్డిగారును, మం. నరసింగరావు గారును, కాశీనాథరావు వైద్యాగారును గోవిందరావునానల్ గారును తదితర ముఖ్యులను సందేశాలంపియుండిరి-

రెండవదినం విషయనిర్ణయసభలో ఆంధ్రమహాసభానియమావళిలోమార్పులుచేయుటకై తీర్మానం తేబడెను-దానిని కాళోజీ నారాయణరావుగారును, తదితరులును తీవ్రముగాప్రతిఘటించిరి- ఆంధ్రులనిర్వచనములో భాష ముఖ్యముకాదనియు తెలంగానాలో ఉండేవారవరైనాసరే ఆంధ్రులంటే చెప్పుకొంటేవారినిఆంధ్రులక్రిందకట్టివేయవలెనని సవరణతెచ్చియుండిరి-ఈసవరణకు నోటీసులేకుండా అకస్మాత్తుగా సభలోప్రవేశపెట్టుట నియమవిరుద్ధమనిబొజ్జంనరసింహులుగారు ప్రతిఘటించిరి-దానికిసరియగు సమాధానమురాలేదు-పైగాఅధ్యక్షులవారు నేనురూలింగ్ ఇచ్చుచున్నాను అని ఆజ్ఞాపించిరి-కాళోజీగారు ఆంధ్రభాషప్రధానంకాకపోయిన తెలంగానాకుబయట అనగా కర్ణాటమహారాష్ట్రజిల్లాలలోని ఆంధ్రులు ఆ_దు రాజాలరనియు, ఇంతెందుకు మీరు ఆంధ్రమహాసభ అనుటకుమారుగ తెలంగానామహాసభఅని పేరు పెట్టుకొంటే బాధలేదనియు వాదించిరి, ఈచర్చపై చాలాకాలం తీవ్రవాదోపవాదాలు జరిగెను-తుదకు అధికసంఖ్యచే మార్పుచేయుటకే అంగీకరింపబడెను- బహిరంగసభలో ప్రతిఘటించుటమనిఒకరనిరి- అతన్నితొందరపెట్టి బహిరంగసభలో చర్చకురానీయలేదు. మూడవదినంరాత్రి ౧౨గంటలకుసభముగిసెను-అప్పుడే ౨గంటలనుండి హైద్రాబాదువారుబస్సులప్రయాణమై తిరుగావెళ్లినగరానికి పగలు౧౧గంటలకు చేరిరి-

ఆంధ్ర మహిళా మహాసభ

చిలుకూరులో మహాసభ రెండవదినం అనగా ౩౦తేదినాడు ఆంధ్రమహిళా మహాసభ శ్రీమతి రంగమ్మగారిఅధ్యక్షతలో జరిగెను-శ్రీమతిగారి ఉపన్యాసం చాలాఉత్తమంగాఉండినదని నాయకులభిప్రాయపడినారు-రెండుదినాలు స్త్రీలమహాసభజరిగెను-నగరమునుండిపూర్వమహిళాసభాధ్యక్షురాండ్రును విచ్చేసియుండిరి-

ఈమహాసభలఏర్పాట్లు ఉత్తమంగానుండెను-తుదినాడు సభాంతములోఅధ్యక్షులవారు ఆహ్వానసంఘమువారిని అందు ముఖ్యముగా చేతవోలు రైతులను, ఆహ్వానసంఘాధ్యక్షులగు గోపాలరెడ్డిగారినిమున్నగువారినివారిశ్రమశ్రద్ధకు ప్రశంసించిరి,మహాసభయొక్క లెక్కలు ఆడిట్ సక్రమంగాచేయించవలెనని బొజ్జంనరసింహులుగారు విషయనిర్ణయసభలో ప్రతిపాదించియుండిరి- దానిని మం. రామచంద్రరావుగారు ప్రతిఘటించిరి- అతీర్మానముపడిపోయెను- మొత్తముపై సభ బాగా జరిగింది, పోలీసుసిబ్బంది బాగానేవచ్చియుండెను-కొందరధికారులును వచ్చియుండిరి- సర్కారీరిపోర్టర్లువచ్చియుండిరి- పత్రికా ప్రతినిధులు ౩ందరువచ్చియుండిరి-

---

నిజాంరాష్ట్ర ఆంధ్ర మహిళా మహాసభ

ఆహ్వాన సంఘాధ్యక్షురాలి ఉపన్యాసము

గతతీరు ౩౦వ తేదీన చిలుకూరులో పదూ వేశమైన నిజాంరాష్ట్ర ఆష్టమాంధ్రమహిళా మహాసభయందు ఆహ్వానసంఘాధ్యక్షురాలుగ శ్రీమతి పులిజాల కమలాబాయిగారిట్లుపన్యసించిరి —

స్త్రీని మాతృస్వరూపముగా ప్రేమించినదేశము మనభారతదేశమే. ఒకప్పుడుసంఘములోఆమె కున్నత్యున్నతస్థానముండేది. దాన్ని తిరిగిపొందటానికి కృషిచేయుట ప్రతిస్త్రీయొక్క ముఖ్యకర్మము. దాని కేదృష్టియందుంచి మన తెలంగాణాయు మహిళాసభలతోపాటు మనమహిళాసభలకూడా జరుపుఅవకాశాలుగల్గింపబడుచున్నవి. అయితేఇప్పటికే నిజంగాఅలోచిస్తే మహిళాసమాజాల అభివృద్ధికైపనిజేసేవాళ్లు మిగలవాళ్లే. అట్లాకాకుండా ఈవుద్యమాన్ని మనమేవ దీపించవలసియున్నది. మనశక్తిచాలదనిఅనుకొనినంతకాలము మనము వెనుకకేనడుస్తువుంటాము కానియుండదుగిడలేము.

మనముఏదేశంలోపుట్టాము? ఏసంఘానికి, ఏజాతికిచెందినవారము? ప్రపంచమంతటా స్త్రీలు వున్నారుగదా వారుగూడామనస్థితిలో నేవున్నారా! వారిలోగలఘంచివెడ్డలేమిటి? అనిప్రశ్నించుకొనినట్లులెతే కష్టంతైన తెలిసిపోతుంది. కొద్దిగాఆయినా తెలిసికొంటే ఏండ్లతరబడిగామనను వెంటాడుచున్న అజ్ఞానము, బానిసతనము, ఆర్థికదారిద్ర్యము సాంఘికదురవస్థలూ ఎట్లామనమువదలిపెట్టుతాచాలవేలలోచనకట్టుతుంది. ఈ శాలోచనవ్యక్తిగతంగాకలిగినదానికన్న, మనమంతాసంఘంగాకలిసినతలోచిస్తేనే ఏదైనామార్గంగనుబడుతుంది.

ప్రస్తుతమువనవిద్యావిధానము ఏమిబాగులేదని మీకందరికి తెలిసినవిషయమే మనశక్తి, బుద్ధి, తెలివుండికూడనిస్సు.దో, దేవలనమనకుమనపొదాలపైనిలబడేశక్తి గలుగుతుందో, దేనిసహాయముచ అన యితరులపైఆధారపడకుండ, మనసమస్యలను మనమేపరిష్కారము కేసికోగలుగుతామో, అది యేలుతైనవిద్య. ఆలాంటివిద్యమనకు మనమాతృభాషద్వారా సులభంగాగ్రహించే అట్లుకేర్పబడాలి విద్యవలనగాని మనస్థితిమనము తెలిసికొనలేము

మనసంఘము, ఆర్థికము శరీరము, మనస్సు, సమాజముయొక్కస్వతంత్ర సేవనాన్ని, గురించియు, పాఠశాలలు, అనాధరక్షణాలయాలు, వితంతుశరణాలయాలు, గృహపరిశ్రమలు, లలితకళలు వారసత్వహక్కులుగురించియు, ఇల్లాంటివి, ఇంతకన్నమించినమరెన్నోవిషయాలు మనసమాజేశములో చర్చింపవగినవైయున్నవి.

• ఆయాదేశాలలోను, మనదేశమందును మన సోదరీమణులు యుద్ధకారణమునయిక్కలపాలైవున్నారు వారికి నశక్తికొలదిసహాయముజేసేబాధ్యతగూడ మనయందుగలదు

మనఆశయాలన్నింటికి మార్గదర్శినిగావుడి మనవుద్యమాన్ని సక్రమముగానడుపగల శక్తివంతురాలైన అధ్యక్షురాలునుకవసరము. శ్రీరంగమ్మరెడ్డిగారు ఈపదవికితగినవారు, యింగ్లీషు ఉర్దు, తెలుగుభాషల్లో వారుమంచిప్రవీణులు, హైదరాబాదుఆంధ్రయువతీమండలి ముఖ్యస్థాపకురాండ్రలోనొకరై దానికిమూడుసంవత్సరాలనుండి అధ్యక్షురాలుగావుండి, తమ యాజమాన్యమున చాలాసోదరీమణులకు సాంఘికజీవనమునందు అభిమానముగల్గింపజేసిరి, వారికీ నాసక్తి కార్యదీక్ష, మనసుముందుకీడ్చగలవు, మీరంతావారి అధ్యక్షపదవిని అంగీకరింపవలయునని కోరుచున్నాను.

మనఈసమావేశానికికారకులైన ఆంధ్రమహాసభాకార్యకర్తలకును మనప్రభుత్వానికిని, కృతజ్ఞతావందనాలు, మనహితచింతలచేయురాజాగారికిని, రాకుమారులు, రాణీమణులకును, ఆయురారోగ్య ఐశ్వర్యములనుప్రసాదించ భగవంతుని వేడుచున్నాను.

బుద్ధిమంతులగు తల్లులు యెల్లప్పుడు తమ పిల్లల శరీరారోగ్యము కోరుదురు ★

పిల్లలు సాధారణముగా అజీర్ణవ్యాధిచే గురియగుచుండెదరు. కాన ప్రతిసమయమందును వారల జీర్ణకోశమును సరియగు తీరుందుంచవలెను.

ఇక్‌ఫాక్‌టోక్ శ్రేష్టమగుస్థిరసాయనపద్ధతులమీద సిద్ధముచేయబడిన నమ్మకమైన ద్రావకము. దీనినివాడుటచే పిల్లలజీర్ణకోశముమరియు ఆరోగ్యము చాలమంచిగాయుండును

ఇక్‌ఫాక్‌టోక్‌ను జ్ఞాపకముంచుకొనుడు

ప్రతి స్థలమందు దొరుకును. సీసా 1కి ధర 15 అణాలు.

khan కాన్

స్త్రీల ప్రదరము, ఋతుదోషము, గొడ్డుతనము మరియు గర్భాశయ వ్యాధులు

'సుందరీసంజీవనీ' (హాథీఛాప్)

అత్యుత్తమమైన ఔషధరాజము. వెల బుడ్డి 1కి 1-0-0
3 బుడ్లకు 2-10-0

పాతజెయిలురోడు, శికింద్రాబాదు. బ్రాంచి: నిజామాబాదు.

వెల ౧౦ తులముల బుడ్డికి రూ. ౧-౮-౦ అరసేరుబుడ్డికి రూ. ౮-౦-౦

ఉంఝాఫార్మసీ: { గాంధిరోడ్, అహమ్మదాబాద్, బొంబాయి నెం. 2, పూనా, మరియు ఉంఝా.

ఏజంట్లు_బి. ప్రాణజీవన్ వ్యాసు అండుకో, 3199 పాతజైలురోడు శికింద్రాబాదు. బ్రాంచి, నిజామాబాదు.

Musthafa

మున్నూరుకాపుయువక మండలి

(హైదరాబాదు)

బీదవిద్యార్థులదరఖాస్తులుకావలెను.

పైమండలిపక్షమున మున్నూరుకాపు బీదవిద్యార్థులకును విద్యార్థివేతనములు, బడిజీతములు పరీక్షారుసుములు, పాఠ్యగ్రంథములు, తత్సంబంధమైన ఇతరపరికరములును ఇచ్చుటకు నిర్ణయింపబడినది కావునపైవాటిలో ఏవిధమైనసహాయము కావలసియున్నను ౧౦ అమర్దాదువరకు దరఖాస్తులుపంపవలెను.

దరఖాస్తుఫారములు మండలికార్యాలయము నుండిపొందగలరు.

ఇట్లు
ఎఱ్ఱంసత్యనారాయణ
కార్యదర్శి

ఈసామియాబజారు ౨౭ తీరు ౧౩౫౦

ప్రకటన హర్రాజు

మామల అబ్కారి సికింద్రాబాదు

సమస్తజనులకు తెల్యపరచడం ఏమనగా అబ్కారి సికింద్రాబాదుయొక్క కల్లుసారాయి దుకాణముల బైరకు, మరియు సర్కారి వ జాగీర్ల అబ్కారిచెట్లయొక్క హర్రాజు సన్ ౧౩౫౧ సాలుగురించి అట్టివెల్లడితప్సీలుయొక్క ప్రకటన వేరే ఇందువెంట ఉదహరించనైనది- ప్రకటన తారీకులలోఉదయం ౧౦ గంటలకు మొహతమీము అబ్కారి సికింద్రాబాదు ఆకుఫోర్డుస్ట్రీటులో అనుకూలమైన షర్తులద్వారా నియమింపబడినది. కావున అబ్కారి వ్యవహారము వలయువారు సదరు ఆఫీసుపైన హాజరు అయ్యి మామల పొందవలయును.

సికింద్రాబాదు అబ్కారి హర్రాజు తారీకులు ౧ చఽ అమురుదాదు ౧౩౫౦ ఫసలి (సాలు) మరియు యద్విషయంతో యేమైన అంశములు విచారించదలచిన యెడల ఆఫీసులో తెలుసుకొనవచ్చును. ఫక్తు.

మోల్వి గులాంమహమదు అబుల్‌హసన్
మొహతమీముఅబ్కారిసికింద్రాబాదు

అన్ని వయసుల వారికి

ఉదయం 8 గంటలు

టీ లేక కాఫీతో వాటిని పుచ్చుకొండి

పీక్‌ ఫ్రియన్స్

గ్లాకో

బిస్కట్టులు

హైదరాబాదు ఆదిహిందూ మహాసభ

డిప్రెస్డుక్లాసువారి అల్లరి—కత్తిపోటు

సికింద్రాబాదు (దక్కన్) తీరు ౩౧ గతించిన ఆదివారము నాడు సికింద్రాబాదు జంపదుహాలులో ఆదిహిందువులుసభచేసిరి. కొత్తఎన్నికలుచేయుటకును సంఘములో ఐక్యతకలిగించుటకును సభచేయబడెను. యువకులుకొందరు ఉత్సాహముతో హాలును అందముగాఅలంకరించియుండిరి హాలునిండుగాసభ్యులువచ్చియుండిరి. సాయంత్రం ౮ గంటలకు సభప్రారంభమయ్యెను, పి. వరసిమ్మలుగారు సభాధ్యక్షతకు మాద్రేగారిని సూచించిరి. అంతలోనే డిప్రెస్డుక్లాసు సంఘమువారైన కే. జగన్నాథం అనువతడు లేచిమాటలుపెట్టైను మాద్రేగారిదూషించెను. ఇదికలహబీజము. దానినిఅందుకొని ౩౦ మందివరకుమాటలుపెట్టప్రారంభించిరి మరొకగుంపులో ఇదివరలో జైలుశిక్షనుపొందివచ్చిన విఠల్ అనువాడులేచి వేదికపైకికత్తినిలాగి ఝళిపించుచుదుమికి మాద్రేగారిపైకి పోడిచేదానికిపరుగెత్తెను. అట్లుచేయుటలో నారాయణస్వామిచేతికి కత్తిదెబ్బతో తగెను. అక్కడఉండిన సి ముదలియారు సి, ఐ. డి అధికారిగారికి అకత్తినిఇచ్చిరి, విఠల్ పలాయనం చిత్తగించెను. అతనివెంటాడి పట్టుకొనిరి- పోలీసువారు రాజాకుతీసుకొనిపోయిరి. అల్లరిప్రారంభించిన జగన్నాథము ఇంకా కూతలనుమానలేదు. అంతపోలీసువారు సభనుఆపివేయించిరి. తర్వాతసభ్యులు కుమ్మరిగూడెంవెళ్లి అచ్చటమాద్రేగారి అధ్యక్షతలో ఏఅల్లరిలేకుండా శాంతముగాసభ సాగించి [illegible] తీర్మానాలు చేసిరి

(౧) నాజీలదౌర్జన్యాని యీసభవారునిరసించుచున్నారు ౨౫ లక్షల ఆదిహిందువులు బ్రిటిషువారి విజయాన్నికోరుతారు. (ఈసభలో చేయుద్ధనిధికి రూ ౧౧౦ రూ. వసూలయ్యెనుకు).

(౨) మహబూబుకాలేజికిచే [illegible] ముతో అల్లరిప్రారంభమైనది. డిప్రెసుక్లాసువారుసభమభంగముచేయుటకే పనిజేయించినట్లుకనబడినది. విఠల్ అను జైలుశిక్షపొందివచ్చినట్టివాడు మాద్రేగారిపైబడుటకు ఘట్టముగర్హ్యమైనది ఆదిహిందూసభ్యులశాంతము ప్రశంసింపబడుచున్నది.

తర్వాత కార్యదర్శినివేదికనుచదివెను హైదరాబాదు సంస్థాన ఆదిహిందూమహాసభఅను పేరుతోఒక కేంద్రముస్థాపితమయ్యెను .దానికి జే. ఎచ్. సుబ్బయ్య బి. ఏ గారు కార్యదర్శిగారు కే. రామస్వామిగారు కోశాధిపతిగారు ఎన్నుకొనబడిరి.

మేహాధ్వంసిని

శరీరముక్కృసించి మానవుని జీవచ్ఛవముజేయు శిరంగిపుండు, మేహవాయువు, మేహవ్రణము; మేహజ్వరము, చర్మవ్యాధులు, శిఘ్రనొప్పులను "మేహాధ్వంసిని" నివారించి, రక్తమును శుద్ధిపరచి నరములకు శక్తినిచ్చును. సేవించుటకు రుచికరము హెచ్చుగా పథ్యములేదు

పెద్దసీసా 1కి రు. 4-0-0
మీడియం ,, 2-4-0
చిన్నసీసా ,, 1-2-0

ది లస్టర్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ, చిక్‌పేట్, బెంగుళూరుసిటీ.

ఏజంట్లు:-పి. వెంకటస్వామి అండ్ సన్సు,
ఇంపీరియల్ పోస్టాఫీసుయెదుట, హైద్రాబాదు దక్కన్

లక్ష్మీస్టోర్సు శికింద్రాబాదు రైల్వేస్టేషను ఎదుట, శికింద్రాబాదు.

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికి సంబంధించిన మరియేజబ్బయినగాని పోగొట్టునట్టి ఒకగొప్పఅద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండిఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును. చెవిటివారు సచ్చముగావిందురు. చెవుడుకొంచమైనను, ఎక్కువగానున్నను, పూర్తిచెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరమువలనగాని నరముల బలహీనతవలనగాని, గొంతునసవలనగాని, ముక్కు మరియే ఇతర అవయవములవల్లగాని కలిగినచెవుడైనను అనుమానము లేకుండ మానును, చీముకారుటగూడ ఆగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగనుండును. ఈఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా వినగల్గుచున్నారు, ధర రు. ౭ పోస్టేజి అ. ౫.

ఏజంట్లు.—సయ్యద్ అబ్దుల్ రజాక్ అండుకో-మ.ఘు.వ. నిజాం కెమిస్టులు. చార్‌కమాన్—హైదరాబాదు (దక్కన్).

A Product of MAHAMBS REMEDIES LTD, P. O. Box 954, Bombay

నమ్మకమైనఖాది చౌకమైన ధరలు

భాగ్యనగర వస్త్రాలయ తగ్గింపు ధరలు

గ్రామాదులలోనుండువారికి చేతినిండాపనికల్పించుటకును, విదేశవస్త్రముల వసరములేకుండ జేయుటకు ప్రతిఇంట ఖాదిప్రవేశింపజేయు నుద్దేశ్యముగన్_న-౫౧ ౨౮-౬-౪౧ జేష్ట బ౹౹ ౩౦ మంగళవారము వరకు రూపాయిఖాది ౦-౧౪-౬ లకు విక్రయించుచున్నాము. కాబట్టి దేశాభిమానులెల్లరు ఈ సదవకాశముతో లాభం పొందండి.

మావస్త్రాలయములో చేతితోవడికినేసిన శుద్ధమైన [illegible] వస్త్రములు, దోవతులు, చీరెలు, ఉత్తరీయములు, కోటు, జోపీలు, బసి[illegible]లు, మ స్లర్లు మొదలగునవి. సిద్ధపరచి యున్నాము.

ఇట్లు
భాగ్యనగర ఖాధి [illegible]లయము
సుల్తానుబజారు హైదరాబాదు దక్కన్
హైదరాబాదు ఖాది స్టోర్సు ఆబిద్-రోడు

అమెరికావ్యవహారములు

అమెరికాసంయుక్త రాజ్యములనుగూర్చిన ప్రధానమైనముచ్చట్లలో మొదటిది ఇపుడు అమెరికా బ్రిటిషువారిపక్షాన యుద్ధంలోదూకునా అనునది. ప్రజలఅభిప్రాయములను అక్కడక్కడ విచారించుచుండగా ఇప్పటికి ౧౦౦ కి ౭౦ మంది అమెరికా యుద్ధంలోదిగి బ్రిటిషువారి సేనలతోకలిసిపోరాడుటకు తమసేనలనుపంపవలెననియే అభిప్రాయముగలిగియున్నట్లు కనిపించుచున్నది.

ఈలోగా అమెరికానుండి బ్రిటనుకు యుద్ధసామగ్రిపోవుచునేయున్నది. అమెరికాసంయుక్త రాజ్యప్రభుత్వమువారు అక్కడక్కడవ్యక్తులనుండికూడ విమానాలనుకొని బ్రిటనుకు పంపించుచున్నారు. ఇపుడు "లిబరేటరు" అనే ప్రాతరకపువిమానములో క్రొత్తమార్పులుచేసి బ్రిటనుకై తయారుచేయుచున్నారు. ఇందులో నాలుగుటన్నులబాంబులను తీసికొనిపోవచ్చును. ఇతరరకపువిమానాలకంటె ఇదిచాలఎత్తుకు ఎగురగలదు. ౩ మైళ్ళఎత్తున గంటకు ౩౦౦ మైళ్లవేగంతో ఎగురగలదు. దీనిలోనుండు పెట్రోలుటాంకీలు చిల్లులుపడ వీలులేనివైయుండును.

అమెరికానుండి ౧౦౦౦ టన్నులపిండి, ౪౦౦౦౦౦౦ గ్రుడ్లు, ౧౨౦౦౦౦ పౌనుటన్నులతో మొదటిఆహారపుఓడ ౩౧ వతేదినబ్రిటనుకుచేరినది

అమెరికానుండి పంపించేసరకులను బ్రిటనుకుఅందకుండచేయుటకై జర్మనులును ప్రయత్నించుచునేయున్నారు. మే ౩౧ వతేదిన రాత్రి జెర్సీసిటీలో పెద్దఅగ్నిప్రమాదముచే అనేకలక్షలడాలర్లసరకు దగ్ధమైపోయెను. ఈసరకులో కొంతబ్రిటనుకు పంపించదలచుకొన్నదట. జర్మను ద్రోహులెవరైనను ఈపనిచేసియుందురేమోయని అనుమానమున్నది. కాని నిజము నిర్ధారణగా తెలియుటలేదు.

బ్రిటనులో అమెరికారాయబారియగు వైనాంటుగారు మే ౩౦ వతేదిన అమెరికాలోని న్యూయార్కునగరమునకుచేరిరి అక్కడినుండి అధ్యక్షుడగురూజ్వెల్టుగారితో టెలిఫోనులోమాట్లాడిరి. ఏమిమాట్లాడిరో తెలియుటలేదు.

అమెరికాకనుక యుద్ధంలోదిగినట్లయితే మెక్సికోకూడా దిగగలదని మెక్సికో అధ్యక్షుడు ఒకప్రకటనచేసినాడు దక్షిణఅమెరికాలోని రాజ్యాలు అమెరికాసంయుక్త రాజ్యము అమెరికాఖండ సంరక్షణకై తనసేనలనుఉపయోగించగలదోలేదో. ఉపయోగించగలిగినను ఉపయోగించుట కిష్టపడునో లేదో అని శంకయించుచున్నవట.

గ్రీన్లెండులో అమెరికాసేనలుదిగుట

అమెరికాసంయుక్త రాజ్యమువారు గ్రీన్లెండులో తమసేనలనుదింపియుంచుటవల్ల పశ్చిమార్ధగోళరక్షణకు ఉపయోగించునని తలచి సేనలనుదింపినారు.

రాబొయ్యేసంవత్సరానికి అమెరికాసంయుక్త రాజ్యరక్షణకై ౩౦౦౦౦ లక్షలపౌనులను వ్యయముచేసెదరట. ఇదిపోయిన జనవరినెలలో తెలిపినఅంచనాలకంటె ౯౦౦౦ లక్షలపౌనులుఎక్కువట.

గ్రీకు ప్రభుత్వము రాజీనామాయిచ్చుట

ఇటీవలజరిగిన సందర్భములవల్ల, గ్రీకుప్రభుత్వము రాజీనామాయిచ్చినది. కొంతమందిమంత్రులను తాలీయావసరమైన కార్యములమీదవిదేశాలకుపంప గోరుచున్నందున గ్రీకురాజు అరాజీనామా అంగీకరించెను. ప్రస్తుతసందర్భములలో ప్రభుత్వసభ్యులసంఖ్య తగ్గింపదలచి ఈ క్రిందివారిని క్రొత్తమంత్రివర్గముగా రాజుగారునియమించిరి.

జూడెరాస్: ప్రధాని, ఖజానామంత్రి. విదేశాంగమంత్రికూడ అడ్మిరల్ సాకెల్లారియో, ఉపప్రధాని, యుద్ధనౌకామంత్రి నికొలాయిడిస్ సేనానీ విమానమంత్రి డిమిటకొక్కిస్. న్యాయమంత్రి, తాత్కాలికయుద్ధమంత్రి, డిమిట్రాకాస్, కార్మికమంత్రి నిరూఫానిడిస్, వర్తకనౌకామంత్రి. చైనాలో కాంతిక్రమములు పునస్థాపితమైనంతనే చైనాలోతమకున్నప్రత్యేకహక్కులను అమెరికావదులుకొనుటకు ఒప్పుకొన్నదట.

బ్రిటనుకు కనడా సైన్యదళములు

జూను ౨ వతేదిన కెనడాప్రధాని మెకంజీకింగు గారు రేడియోమాట్లాడుచూ, ప్రతినెల ఎక్కువసైన్యమును పంపెదమని వాగ్దానంచేసిరి ఈసంవత్సరం మూడవకొల్పపు డివిజనును టాంకుబ్రిగేడును. కవచితడివిజనును, ఇంకా అనేకసహాయదళములను తమఖర్చుతో సిద్ధపరచి మేము పంపెదము.

ఫ్రెంచినావను డచ్చి యుద్ధ నావ ఆపినది

ఫ్రెంచివిక్టోపెగును డచ్చి యుద్ధనావయను లాన్కిన్సలెగ్జెను పడమటిఇండియాలంకలప్రాంతమునఅటకాయించినది. ఆఫ్రెంచి నావ మార్సెయల్సునుండిబయలుదేరి డాకరుకుపోతెను. అందులో మార్టినీకుకు వెళ్లుచుండిన ౨౦౦మందిజర్మనులుండిరి. వారెందుకుఅందుండిరో తెలియలేదు. విచారణ జరుగుచున్నది.

ఆస్ట్రేలియాలో బట్టల నియమము

సిడ్నీ, జూన్ ౨.

ఆస్ట్రేలియాలోకూడ ఇంగ్లాండులోవలెనే బట్టలనియమమును ప్రభుత్వం అమలు జరుపవచ్చును. అట్లుజరిపితే ఇప్పుడున్న బట్టలు అయిపోయిన తర్వాత, ఆస్ట్రేలియాలో సివిలియనులకు సూట్లు ఉండవని దేశ వ్యాప్తాధికారులు చెప్పెను.

అయిర్లాండుకు అమెరికా నావ

రెండుఅన్నదానావలనులో క్రమము ఐర్లెండు అమెరికానుండికొనవచ్చును. శరణాగతులకు ౫ లక్షల మిలియనుడాలరులు రెడ్క్రాసుకు దానముగా నివ్వబడును.-అని ప్రెసిడెంటు రూజువెల్టు చెప్పెను-ఈసూచనను ఐర్లెండుప్రభుత్వము అంగీకరించినది. ఐర్లాండుకు యుద్ధపస్తుయిలు చేయకుండుటకు అమెరికాప్రభుత్వము గావించిన నిర్ణయమునకు తనప్రభుత్వము అసంతృప్తి చెందినదని ఐర్లాండుయొక్క అమెరికారాయబారి బ్రెన్నెనుగారు ప్రకటించిరి తాము ౧౨ నావలను కొనదలచిరి. లేక అద్దెకుపుచ్చుకొనదలచిరి. అమెరికావారు రెండింటినిమాత్రము యివ్వదలచిరి

హిట్లరు-డార్లానుల ఒడంబడిక షరతులకు ఇటలీ ఆక్షేపణ

హిట్లరుకున్నూ, అడ్మిరల్ డార్లానుకున్నూ యీక్రిందిరీతిగా ఒడంబడికలుజరిగినట్లు తెలియుచున్నది. ఫ్రాంసులోని తూర్పుకోస్తాప్రాంతం జర్మనీవశమంగోఉన్నది. మరొకగ౫ మైళ్ళ వెడల్పుగలప్రాంతములు అకోస్తాకుంట జర్మనుసేనలను స్పెయినులోనికి సులభముగాపంపుటకై యీభాగమును హిట్లరుకోరెను. ఈక్రిందికను తనకిచ్చినందులకుబదులుగా ఫ్రాంసులోని ఉత్తర భాగమందు జర్మనులవశమందున్న ప్రాంతములోని సుమారు ౨౦మైళ్ళ వెడల్పుగలఖండికను విషీ ప్రభుత్వమువారు వశపరుచుకొనుటకు హిట్లరుఒప్పుకొనెను. జర్మనీకి ఫ్రాంసు ఎక్కువగా సహాయము చేయవలెనని కోరెను.

ప్యారిసునగరము విషీప్రభుత్వమునకే ఒప్పజెప్పబడును. అల్సెసులోరేనుప్రాంతమున్మాత్రము విషీప్రభుత్వమునకు యివ్వబడదు, ఆఫ్రికాలోని ఫ్రెంచికాలనీలను విషీప్రభుత్వముయొక్క ఏలుబడిక్రింద నేవుంచుకొనుటకు హిట్లరుసమ్మతించెను. కాని యీకాలనీలను యితరుల చేతులలోనికిపోకుండా విషీ ప్రభుత్వము బందోబస్తు చేయవలెను అనగా డీగాల్ సేనానిపై విషీప్రభుత్వము యింకను దండయాత్రసాగించలేదు. ఇందులకు కారణమేమనగా పైచెప్పిన హిట్లరుడార్లను షరతులను ఇటలీప్రభుత్వముఆమోదించలేదు- ఏవో కొన్ని ఆక్షేపణలను చెప్పుచున్నది.

డచ్చిఈస్టిండీస్ దీవులు

డచ్చిఈస్టిండీస్ దీవులకువచ్చిపొయ్యేవారలవిషయమైఇప్పటికంటె ఎక్కువజాగ్రత్తవహించే ఏర్పాటులు జూన్ ౧వతేదినుండి ప్రారంభమైనవి.

బ్రిటిషునౌక ముంచబడుట

బ్రిటిషుసాయుధనౌక (క్రూయిజరు) ఒకటి ముంచివేయబడినట్లు జూన్ ౧వతేదిన ప్రకటన చేయబడినది.

ఇంతవరకుఅమెరికాలో తయారుచేసే యుద్ధసామగ్రిలొంకట అమెరికాకుకావలసినది పోను మిగిలినదిమాత్రమే విదేశములకీయవలసిన దనియుండెను, కానిఇపుడుయుద్ధంచేయుచున్న విదేశాలకే మొదట యివ్వవలెనని రూజువెల్టుగారు ఆజ్ఞచేసినారు.

సంపూర్ణ ఒడంబడికకై రష్యా జర్మనీల రాయబారాలు

లండను, జూను ౩.

జర్మనీ రష్యాలమధ్య సమగ్రమైన ఒడంబడికను చేసికొనుటకు రాయబారములు జరుగుచున్నవి ప్రస్తుతముజరుగుచున్న ప్రాథమికచర్చల ఫలితంపైననే హిట్లరుస్టాలినులు సమావేశమగుట ఆధారపడివున్నది.

జపాను వివిధ భాగాలలోను జర్మను "యాత్రికులు" దిగుచున్నారు. టోకియోలో గూడా జర్మను వేగులపనులు విరివిగా సాగిపోతున్నవి. ఈ పరిస్థితులనుచూచి దేశభక్తిధురీణులైన జపానువారు భంగారుపడుచున్నారు

సింగపూరుపై జపాను దృష్టి

"జపానువారు తమదృష్టిని సింగపూరుపై కేంద్రీకరిస్తున్నారు. దీనిద్వారా మలాకా జలసంధులనూ, డచ్చిఇండీసునూ కొట్టివేయవలెనని జపానువారిఉద్దేశ్యము సింగపూరునుపట్టుకొనుట అంతసులభమైనపనికాదు దాదాపుఒకలక్షమంది సైనికులు అక్కడ రక్షణసాగిస్తున్నారు.

ఏదైనా అత్యవసరపరిస్థితి ఏర్పడితే, హాంగుకాంగు మనీలా, జావా, బోర్నియో, పోర్టుడార్విను మొదలైన స్థానాలనుంచికూడారక్షణకు సింగపూరురాగలవు. జపానువారు అక్కడ ఎత్తువేస్తే ప్రమాదకరంగా పరిణమించును.

సంవత్సరము చందా [illegible] రూపాయిలు
[illegible]
3 రూపాయిలు
బ్రిటిషిండియాకు
సంII చందా
[illegible] కల్దారు
పాతపత్రికలకు
వెల ప్రత్యేకము

గోలకొండ పత్రిక

Golkonda Patrika

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

The only Popular Paper That reaches The masses In the Dominions

Best Medium for Advertisement

Volume 16 | **Hyderabad-Dn** | **Monday 9th June 1941** | **Number 11**

బహద్దర్ యార్జంగుగారి 'ఫర్మానులు,'

పత్రికలపై నిషేధపు 'హుకుములు'

ఖాయదెమిల్లత్ ఆనరీ మలిక్ నవాబు బహద్దర్ యార్ జంగు బహద్దర్ గారు ఇత్తెహాదుల్ ముస్లిమీన్ సంఘసభలో కొన్ని స్థానికపత్రికలను గూర్చి ముసల్మానులకీక్రిందివిధముగా తమ ఆజ్ఞలను [illegible].

ఈరాష్ట్రములో కొన్ని పత్రికలు మతభావాలతో [illegible]. మనకుఅనుకూలముగా ప్రచారము చేయుచుండిన పత్రికనుబంధించివేసిరి. వీరు అనుండి ధనాలుచేసి చెల్లించినజమానతుపై కొన్ని అప్పుచేసుకొన్నారు. ప్రభుత్వమువారి యీచర్య "జులుం"తో కూడినట్టిది, అది కేవలము [illegible], దానిని దానినిచదువువారిపైన ఇంకొకపత్రిక భయముతో తన ధోరణిని సంకుచితం చేసుకున్నది. పూర్తిగా ఎత్తివేయుంచుకొనుట [illegible] ఏదోవిధంగాఉన్నామని అనిపించుకొని [illegible] అప్పత్రిక తనకలాన్ని అగబ [illegible] కారవహ్మదుగారిఅబద్ధపత్రి [illegible] ఉన్నది [illegible] పరమాంపత్రిక మాటవా [illegible] లేదు. నిజాంపత్రిక యూ అదివా [illegible] విమర్శ చేస్తూవున్నది,ఇట్టిపత్రికలనుపువారిని తర్జించి చేయుచెప్పుటయేమనగా అట్టివారు ప్రభుత్వమువారిచ్చుపైకముతో ఆనందంగా జీవించవచ్చును, కాని దేశములో వీరిపత్రికలకేమిన్ని గౌరవంలేదు, మతంవిషయములో [illegible] చెప్పవలెనుగా దానినిఎవ్వరునమ్మకొనరాదు. దానిని బహిష్కరించండి కాని దానిముందు [illegible] చేయవద్దండి.

సభలోనుండిఒకడు "మష్హుత్" పత్రికవిషయంలోఏమిఆజ్ఞ

నవాబుగారు విడుదలండిదానిమాట, అదినిన్న మొన్న పుట్టిన ఫురుటిలోవిషిల్లు పత్రికాప్రపంచములో ఇంకారెన్నాళ్ళుబ్రతుకనీయండి ప్రభుత్వము దీనినిశంకలో ఎత్తుకొనితిప్పుతూ ఉన్నది, దానిచావుఅదేవస్తుంది.

నవాబుగారు మరల తమధోరణిలో ఇట్లుఉపన్యసించిరి: "ప్రభుత్వానికి నేనుయిచ్చే సలహా ఏమంటే పత్రికలపై ప్రభుత్వంమోపిన నిర్బంధాలను ఎత్తివేయవలసింది. ముసల్మానుల భావప్రకటనను [illegible]"

ఇంతలో మరలనాటకపద్ధతి ప్రారంభమయ్యెను, ఒకరిట్లుప్రశ్నించిరి, ఖాదిమొఖొంమిల్లత్ జాపతులో మీఅభిప్రాయమేమి?

నవాబుగారు "అపత్రికను దానిగతికివదలివేయండి ఆదిస్వయముగా లెక్కకురానట్టిది.

నవాబుగారు సభ్యులతో "ఈనిర్ణయాలకు విరుద్ధులైనవారెవరైనా వాయన్నారా? సభ్యులుఏకవాక్యంగా "లేరు లేరులేదు (హర్గిజాలేదు)

నవాబు "నేనుబోధించినబోధలు మీకు జ్ఞాపకములున్నవేనా?

సభ్యులుఏకవాక్యంగా చిత్తము, చిత్తము.

ముసల్మానులకు "కేమహాంకుం" ఇచ్చుటయే

మహాసభ తీర్మానము

౫ వ పేజి తరువాయి

([illegible] తీర్మానము)

[illegible] అనుశృతముగా వచ్చుచున్న [illegible] పెట్టుకొనుట మున్నగు హక్కులను [illegible] తొలగించుటకు కావింపబడుచున్న దుష్ప్రచారము ప్రభుభక్తి పరాయణులను, [illegible] కలవరము కలిగించుచున్నది. కనుక [illegible] సభలలో ఈవిషయమున చేయబడిన తీర్మానము లను ఈ మహాసభవారు దృఢపరచుచు [illegible] అనుమానములను అపలంపరచవలయునని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

౧౫) వ తీర్మానము

మాప్రజలను రాజకీయములలో పాల్గొనకుండ ప్రభుత్వమువారి క్రొత్తనియమావళి అనవసరమనియు, దేశముయొక్క పురోభివృద్ధికి నష్టదాయకమనియు సామాన్య పౌరసత్వపు హక్కులకుకూడ భంగము కలిగించుచున్నదని అభిప్రాయపడుచు అట్టినియమావళిపై పునరాలోచించవలసినదని ప్రభుత్వమువారిని ఈమహాసభవారు కోరుచున్నారు.

(అధ్యక్షపీఠమునుండి)

(౧౬) వ తీర్మానము- పౌరస్వత్వములు

రాష్ట్రప్రజలయొక్క పౌరస్వత్వములు దినదినము అరికట్టబడుటవలన గౌరవముగల ప్రజలకు జీవనము దుర్భరమగుచున్నది. గాన ఈమహాసభవారు గతమహాసభలయందు గావింపబడిన తీర్మానములను ధృవపరచుచు సత్వరమే భావస్వాతంత్ర్యము, వాక్స్వాతంత్ర్యము, రచనాస్వాతంత్ర్యము, సమావేశ స్వాతంత్ర్యము ఆత్మస్వాతంత్ర్యము, మత స్వాతంత్ర్యము, పత్రికాస్వాతంత్ర్యము మున్నగు ప్రాథమికహక్కులను ప్రసాదింపవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

(అధ్యక్షపీఠమునుండి)

(౧౭)వ తీర్మానము- దిగ్బంధనలు

ఈమధ్యన ప్రభుత్వమువారు కొందరు దేశీయ సేవకులను విచారణ లేకుండా దిగ్బంధితులుగా నొనర్చియున్నారు, అదేవిధముగా మనకార్యకారిణీసభ్యులగు శ్రీ బద్దం ఎల్లారెడ్డిగారినికూడ దిగ్బంధముగానొనర్చి మహాసభయొక్క ముఖ్య కార్యకర్తలలో నొకరియొడ (శ్రీ. హనుమయ్య చౌదరిగారు) అన్యాయము గావించియున్నారు కావున ఈమహాసభవారు ఈవిషయమై సంతాపమును వెలిబుచ్చుచు సత్వరమే ఇట్టివారందరిని విడుదలచేయవలయునని ప్రభుత్వమువారిని ప్రార్థించుచున్నారు.

[అధ్యక్షపీఠమునుండి]

౧౮వ తీర్మానము-నియమావళిమార్పు

సప్తమాంధ్రమహాసభలో అంగీకరింపబడిన ౧వ తీర్మానమునకుఅనుగుణ్యముగా ఉపసంఘము వారిసూచనలు స్థాయిసంఘము వారిద్వారా ప్రవేశపెట్టిన నియమావళిమార్పులను అవ్యటన్నిటన్ స్వల్పమార్పులతో ఈ సభవారు అంగీకరించుచున్నారు

ప్రతి:- శ్రీ పాల్కుర్తి వెంకట్రామారావుగారు,

౧౯వ తీర్మానము (స్థాయిసంఘఎన్నిక)

ఆంధ్రమహాసభపనులను నిర్వర్తించుటకు అంత మాత్రమునను సరించి రాబోవుసంవత్సరమునకు క్రిందివారినిఆయాజిల్లాలపక్షమున స్థాయిసంఘ సభ్యులుగా ఈసభవారుఎన్నుకొనుచున్నారు

౧ శ్రీ చిక్కపల్లి రామచంద్రరావుగారు, ౨ ,, మందుముల రామచంద్రరావుగారు, ౩ ,, పి. శ్రీనివాసరెడ్డిగారు, ౪ ,, కేశవరావుగారు (హైదరాబాదునగరము), ౫ , సర్వదేవభట్ల రామనాథంగారు ౬ ,, పర్చా రంగారావుగారు (ఓరుగల్లుజిల్లా). ౭ ,, వెంకట్రామారావుగారు, ౮ ,, ప్రభాకరరావుగారు (కరీంనగరుజిల్లా) ౯ ,, గవ్వా అమృతరెడ్డిగారు, ౧౦ , కే. వెంకట్రామారావుగారు (నల్లగొండజిల్లా): ౧౧ ,, జి. రామారెడ్డిగారు, ౧౨ ,, బచ్చు వెంకటేశ్వరగుప్తగారు (మెదకుజిల్లా) ౧౩,, డి. రామారెడ్డిగారు ౧౪ ,, కె బలవంతరెడ్డిగారు (అత్రాఫు బల్దాజిల్లా), ౧౫ ,, బి. కేశవరావుగారు. ౧౬ ,, బిక్కనూరు నారాయణరెడ్డిగారు (నిజామాబాదజిల్లా): ౧౭ ,, ఆ. రామారావుగారు, ౧౮ ,, విశ్వనాథరావు కాచేగారు (ఆదిలాబాదుజిల్లా): ౧౯ ,, పిర్వేలు నారాయణరెడ్డిగారు. ౨౦ ,, ఎరమల్ల రామస్వామిగుప్తగారు (బాగాయతుజిల్లా ౨౧ ,, నందిగామ దత్తాత్రేయరావుగారు. (ఇతర సాంతీయులు); ౨౨ , వట్టికోట ఆళ్వారుస్వామిగారు ౨౩ ,, వెంకటస్వామిగారు, (సికింద్రాబాదు) ౨౪ ,పి. హనుమంతరావుగారు ౨౫ ,, వెంకటరెడ్డిగారు [మహబూబునగరం].

ఖుదాయిఖిద్మత్ గార్ లకు పరీక్షా సమయము

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారి ఉపన్యాసము

సరిహద్దురాష్ట్రంలో బన్ను జిల్లాలో ఖాజా శ్రీఅహమ్మద్ ఖాన్ అను ఊరిలోఒకసభయందు ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు ఉపన్యసించుచుఇట్లుచెప్పిరి "మీకుపరీక్షాసమయము వచ్చుచున్నది. మీరుమీదికితోసుకొని వచ్చుచున్న మహాప్రవాహమునుండి ఈదేశమునుమీరు రక్షించవలసియున్నది మీరందరునుకలిసి నిష్కపటముగాపనిచేసినచో మీరాప్రవాహమును రానుండచేయగలరు. కానిఅందులోమీరుకొందరు ప్రతిఘటించుచుమరణించవలసి యుండును మీవిధినిమీరునెరవేర్చనిచో ఈప్రపంచములోవనిచేయు అనేకజాతులవలెమీరును పేర్మలేకుండ ఊడ్చుకొనిపోగలరు.

సరిహద్దురాష్ట్రంనుండి,అతలికి పునమ్మలను అపహరించుకొనిపోవుచుండువిషయమై ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు ఇట్లుచెప్పిరి. "మన ముస్లిములతుల పక్షపువారము. మనసోదరులలోనెవరైనను మరొకమతమునకు చెందినవానిని బాధించుచో మనసోదరునితో పోరాడుటకుమనము వెనుదీయరాదు.

భారతదేశానికి క్రొత్త దానమేదీలేదు

డెవన్ షైరు ప్రభువుమాటలు అప్రమాణములు

రూటరుమహాశయుడు కనుగొన్న విషయము

పోయినసంచికలో డెవన్ షైరుప్రభువు లీడ్సు విద్యాపీఠమందు ఇచ్చినఉపన్యాసమును సంపాదకీయముఉండిన పుటలో ప్రకటించి యున్నాము కదా? ఇప్పుడుఆమాటలను ప్రమాణంగాతీసికొని భారతదేశవిషయంలో బ్రిటిషువారివైఖరి మారినదని తలచరాదనిరూటరు మహాశయుడనుచున్నాడు.

అట్లాఏదైనమార్పుఉంటే పార్లమెంటులో ప్రకటించకుండాఎక్కడనో విద్యాపీఠకార్య క్రమ సమయంలో బైటపెట్టుట జరగనేజరగదని అతడువాదించుచున్నాడు. కాబట్టి౧౯౪౦ అగష్టులో భారతదేశపువైస్రాయి చేసినప్రకటనలో చెప్పబడినదానిపైమార్పుదిగాని డెవన్ షైరుప్రభువు ఉపన్యాసములో భావమనితలచరాదని అతడనుచున్నాడు.

ఎంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ ఎస్స్యూరెన్సు కం. లిమిటెడ్

ఈకంపెనీవారి ౧౯౪౦ వ సంవత్సరపు నివేదికయొకటి మావద్దకువచ్చినది. దీనిని ఆసాంతము పరికించగా మాదృష్టికి కనబడిన ముఖ్యమయిన విషయము దీనికుస్థిరమగు (ఆర్థికస్థితి చాలమితవ్యయమువల్ల కంపెనీయొక్క నిలవధనము వృద్ధి చేసి యితరభీమాసంస్థలు తమపాలసీదారులకొసగుచున్న సౌకర్యములన్నిటిని యీసంస్థకూడా యిచ్చుచున్నది. యుద్ధపరిస్థితులవలన కొన్ని అననుకూలములేర్పడినప్పటికిని యీ సంవత్సరకాలములో రు ౧,౩౧,౫౦,౦౦౦ ల విలువగల్గిన ౭,౩౧౯ పట్టాలు యివ్వబడినవి. మరణములవల్ల రు ౧౩,౫౫,౦౦౦లున్ను, నిర్ణీతకాలము పూర్తియగుటచే రు. ౩౧, ౪౫౦౦ లున్ను పట్టాలపైచెల్లింపబడును కంపెనీవ్యయములు ప్రతిశతి ౧౬.౮ మాత్రమే. ఆదాయవ్యయపట్టికను పరిశీలించగ భీమానిధి రు ౫,౦౨,౩౦,౦౦౦ రు యింకేగాక రిజర్వునిధి ౩ ౨,౭౪.౧౦౦ మొత్తము ఆస్థి రు ౫,౬౦,౯౦ ౦౦౦లు. ధనముయొక్క పెట్టుబడులన్నియు చాలనమ్మకమును స్థిరమైనవిగానున్నవి. జీవితభీమాయొక్క ప్రాముఖ్యత అధికముగా యున్న యీరోజులలోయిట్టిస్థిరమగు భీమాకంపెనీయందు ఒకపట్టాతీయుట మంచిపెట్టుబడియేయగును.

హైదరాబాదు ఖాక్సార్ల అక్రమ సంఘమని ప్రకటింపబడుట.

బ్రిటిషిండియాలో ఖాక్సారుఉద్యమం అక్రమమైనట్టిన్యాయవిరుద్ధమైనట్టి సంఘమనిప్రభుత్వమువారుశాసించినారు. హైదరాబాదుసంస్థానంలో కేలకొలదిమంది ఖాక్సారులున్నా వారినాయకులున్నారు అందుచేత హైదరాబాదు ప్రభుత్వమువారుకూడా ౧౩౫౦. శనివారంనాడుజరీదాలో ఈక్రిందివిధంగా ప్రకటించినారు.

ఖాక్సారుఉద్యమం అని ప్రసిద్ధికాంచిన అంజుమను హైదరాబాదురాష్ట్రములో న్యాయవిద్ధమనియుశాంతిభూతికి భంగకరమగు సంఘమనియు నిర్ణయింపబడుచున్నది. దానిఅస్తిత్వముప్రజలకు అపాయకరమైయున్నది. కావునహైదరాబాదుప్రజాసంరక్షక శాసనము సూత్రము ౧౬ప్రకారము ఈసంఘాన్నిన్యాయవిరుద్ధ సంఘమని నిర్ణయించడమైనది. ఈఅంజుమనుకొన్ని మార్పులచేసుకొన్నంతనేలేక పేరుమార్చుకొన్నప్పటికి నితనఅస్తిత్వమును కొలొప్పజాలదు ఎంతవరకైతే యీఅంజుమనులోని సభ్యులలోకొంతమందిలో నైననుసరె ఐకమత్యముండునో అంతవరకిదిన్యాయవిరుద్ధసంఘముగానే పరిగణించబడును.

(సంతకం) మీర్ అజహార్ హసేన్
ప్రభుత్వకార్యదర్శి

బ్రిటిషువారు ముంచిన నౌకల లెక్క

జర్మనులవలన లోఅంతమైనవారములో బ్రిటిషువారిచే ౭౩ వేలటన్నులపరిమాణముగల శత్రునౌకలుకొన్ని సముద్రములో ముంచబడినవి, మరికొన్ని పాడుచేయబడినవి.

ఖాక్సారుల యూనిఫారం

నిషేధము

మద్రాసురాష్ట్రములో ఎక్కడగాని ఖాక్సారులుఖాకీలాగు, ఖాకీషర్టు, ఇవిచేసిన తమయూనిఫారములనుపూర్తిగాగాని, కొంతగాని ధరించితిరుగరాదని మద్రాసుప్రభుత్వమువారు ఆజ్ఞచేసినారు.

విరుగ కొట్టబడిన జర్మను విమానము

హైదరాబాదు (దక్కన్) తేది ౩౧

బ్రిటిషువారికి మ-ఘు-వ- నిజాంప్రభువుగారు సహాయ్యంచేసినట్టి విమానదళముచే పడగొట్టబడిన ఒకజర్మనువిమానము ఇప్పుడుహైదరాబాదు నగరానికి తేబడి బాగేఆమలో ఉంచబడినది. దానినిచూడదలచినవారలు ఒకరూపాయటిక్కెట్టుకొనుకొని [illegible] తేదులలో ఉదయం ౭గం, మొదలు ౧౧గం, వరకున్ను, సాయంకాలము ౫గం, మొదలు రాత్రి ౯గం వరకున్న చూడవచ్చును టిక్కెట్టులవల్లవచ్చుదద్రవ్యముహైదరాబాదు యుద్ధనిధికియివ్వబడును

ఇంగ్లీషువారియుద్ధముఖర్చు

౩ సెప్టెంబరు ౧౯౩౯లో ఇంగ్లీషువారు జర్మనీపై యుద్ధముప్రకటించినారు. ఆనాటినుండి ౨౬ ఏప్రెల్ ౧౯౪౧ వరకు ఇంగ్లీషువారు యుద్ధంపై ౨౬౩౦ కోట్ల ౩౦ లక్షలపౌనులు ఖర్చుఅయినవి అనగా ఒకపౌనుకు ౧౩-౧౦-౯ కల్దారు మారకముప్రకారము ౩౪౯౪ కోట్లకల్దారు రూపాయిలఖర్చుఅయినది. అందులోను తారతమ్యముంది. ౧౯౩౯ లోను ౧౯౪౦ లో తక్కువఖర్చుఅయింది ౧౯౪౧ మరీయెక్కువఖర్చుఅయింది. సెప్టెంబరు ౧౯౩౯ నుండి మార్చి ౧౯౪౦ వరకు ఇంగ్లీషువారికి యుద్ధములో ప్రతినెలకు ౧౬ కోట్ల ౬౦ లక్షల పౌనులఖర్చుపట్టింది. అనగా ౨౨౭ కోట్ల కల్దారురూపాయిల ఖర్చుఅయింది. ఏప్రెల్ ౧౯౪౦ నుండి మార్చి ౧౯౪౧ వరకు ప్రతినెలకు సగటుపై ౩౦ కోట్లు ౩౦ లక్షలపౌనులఖర్చుపట్టింది. అనగాసుమారు ౪౪౧ కోట్ల కల్దారురూపాయలు. ఆనగాదినానికి సుమారు ౧౪ కోట్లకల్దారురూపాయిల వ్యయమైంది.

సవరణ.

'ఆంధ్రకేసరి' గ్రంథమాల తరపున ప్రచురింపబడిన 'తెలుగుపల్లె' లో గ్రంథకర్త శ్రీ కొమరగిరి నారాయణరావు వకీలు హైకోర్టు అనిపొరపాటున పడింది. కాని శ్రీ రావుగారు వకీలేకాదు, అని పాఠకులు తెలుసుకోగలరు.

'వ్యవస్థాపకుడు.'

Printed and Published by, G Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor- S Prathapa Reddy B. A. B. L.